

టీడీపీలో నూతనోత్సాహం

- టీడీపీలోకి పెరుగుతున్న వలసలు
- ప్రభుత్వంపై వ్యతిరేకత
- టీడీపీకి అనుకూలంగా గాలులు
- పార్టీలో చేరేందుకు ఇంకా పలువురు సిద్ధం



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి (ఫైల్)



టీడీపీలో చేరుతున్న ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య (ఫైల్)



టీడీపీలో చేరుతున్న తంబళ్లపల్లెకు చెందిన దాసరిపల్లె జయచంద్రారెడ్డి (ఫైల్)

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాలోనూ అధికార వైసీపీతో పాటు తటస్థులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరుతుండడంతో జిల్లా తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం ఉరకలు వేస్తోంది. రోజురోజుకు ప్రభుత్వంపైన అన్ని వర్గాల ప్రజల్లోనూ వ్యతిరేకత పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా గాలులు వీస్తుండడంతో పలువురు టీడీపీలో చేరుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, రాజంపేటకు చెందిన పోలి సుబ్బారెడ్డి, మేడా విజయశేఖర్‌రెడ్డిలు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. తంబళ్లపల్లె నియోకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లె జయచంద్రారెడ్డి కూడా పసుపు కండువా కప్పుకుని నియోజకవర్గమంతా ముమ్మరంగా తిరుగుతున్నారు. వీళ్లే కాకుండా రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు పసుపుజెండా నీడన చేరే అవకాశం ఉండడంతో జిల్లా టీడీపీలో కదనోత్సాహం ఉరకలు తొక్కుతోంది.

గత ఏడాది జిల్లాలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర, చంద్రబాబు పర్యటనలతో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాబోయే ఎన్నికల సమరానికి ఉత్సాహంతో సన్నద్ధం అవుతుండగా అధికార పార్టీ ప్రజాగ్రహంతో రోజురోజుకు ప్రజల్లో పట్టుకోల్పోయి కార్యకర్తలు, నాయకులు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోతున్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో గృహిణుల్లో ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అమ్మఒడి ఏటా రూ.15 వేలు ఇస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి ప్రస్తుతం రూ.13 వేలు మాత్రమే. ఇస్తున్నారు. కరెంటు బిల్లులు, సొంత ఇల్లు, సొంత నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయనే నెపంతో ఏటా అమ్మఒడి లబ్ధిదారుల సంఖ్య తగ్గిపోతోంది. దీంతో విద్యార్థుల తల్లులు జగన్ అంటేనే మండిపడుతున్నారు. జగనన్న విద్యాకానుక, జగన్ విద్యాదీవెన వంటి పథకాల లబ్ధిదారుల ఎంపికలో అనేక నిబంధనలు పెట్టి ఏటా లబ్ధిదారులు తగ్గిపోతున్నారు. దీంతో విద్యార్థుల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటింటికీ రేషన్ బియ్యం సరఫరా చేస్తామని చెప్పి.. ఇప్పుడు ఇవ్వడం లేదు. ఈ వాహనాల కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వ్యయం చేసింది. దీనిపైనా ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఇదే సమయంలో వేతనాలు, పీఆర్‌సీ, డీఏలు వంటి అంశాలపైన దాదాపు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం పట్ల ఆగ్రహంగా ఉన్నారు. తమకు వేతనాలు పెంచడంతో పాటు గ్రాట్యుటీ అమలు చేయాలని, ఇంకా అనేక డిమాండ్లతో దాదాపు 25 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం వీళ్ల సమస్యల పరిష్కరించడానికి చొరవ చూపకపోగా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిధుల్లోనూ అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృతంగా ఉద్యమం చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు సైతం తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కారు. నేడో రేపో.. మరి కొంత మంది ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు.. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదనే ఆలోచనలో ఉన్నారు. ఇదే సమయంలో తమ రాజకీయ భవిష్యత్తు కోసం టీడీపీ తలుపులు తడుతున్నారు.

ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల చేరిక

బుధవారం విజయవాడలో వైసీపీ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డిలు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన బలిజ సామాజిక వర్గానికి చెందిన సి.రామచంద్రయ్య రాకవల్ల అటు కడప, ఇటు అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాలలో టీడీపీకి మేలు కలుగుతుందని టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బావమరిది మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి కూడా టీడీపీలో చేరారు. గతంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఈయన.. తర్వాత కాంగ్రెస్ పార్టీ అనంతరం వైసీపీలో చేరారు. అప్పటి నుంచి వైసీపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేశారు. ప్రస్తుతం ఆయన టీడీపీలోకి రావడం వల్ల టీడీపీకి అదనపు బలం చేకూరినట్లు అయింది. రాజంపేట నియోజకవర్గానికి చెందిన పోలి సుబ్బారెడ్డి సుమారు 3 నెలల క్రితం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈయన రాక వల్ల రైల్వేకోడూరు నియోజకవర్గంలో టీడీపీకి ఉపయోగం కలుగుతుంది. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కుటుంబానికి చెందిన మేడా విజయశేఖర్‌రెడ్డి టీడీపీలో చేరి నియోజకవర్గ వ్యాప్తంగా ముమ్మరంగా తిరుగుతూ టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లె జయచంద్రారెడ్డి గత నెలలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అప్పటి నుంచి నియోజవర్గమంతా ముమ్మరంగా పర్యటిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆయన రాక వల్ల టీడీపీకి ఉపయోగం కలుగుతుందని చెప్పవచ్చు. వీళ్లే కాకుండా రాబోయే రోజుల్లో మరింత మంది అధికార పార్టీ ముఖ్య నాయకులు పసుపుజెండా నీడన చేరడం ఖాయంగా కనిపిస్తోంది. రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ముక్కా రూపానందరెడ్డి కూడా త్వరలోనే టీడీపీలో చేరతారనే ప్రచారం ఉంది. ఆయన ఇటీవల చంద్రబాబును కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలానికి చెందిన ఓ ప్రముఖ కుటుంబానికి చెందిన నాయకులు కూడా టీడీపీలో చేరతారనే ప్రచారం జోరుగా ఉంది. వీటన్నింటినీ పరిశీలిస్తే.. రాబోయే రోజుల్లో అధికార పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరే నాయకుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చని పలువురు పేర్కొంటున్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు..



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపగలిగే నాయకుడు చంద్రబాబు మాత్రమే. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ దివాళా తీసింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని గాడిన పెట్టగలిగే దార్శనికత ఉన్న నాయకుడు చంద్రబాబు ఒక్కరే. ఎన్నో కేసులు, ఇబ్బందులు ఎదుర్కొన్నా నాయకులు, కార్యకర్తలు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ప్రభుత్వం ఎంతగా వేధిస్తే అంతకు రెట్టించిన ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తున్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే పలువురు అధికార పార్టీ నాయకులు టీడీపీలోకి వస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ చేరికలు మరింత పెరగనున్నాయి.

- జగన్‌మోహన్‌రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

పకడ్బందీగా ఆరోగ్య సురక్ష

- ఆరోగ్యశ్రీ యాప్ ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి : కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పీఎస్ గిరీషా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పీఎస్ గిరీషా, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 2 నుంచి జరుగుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలని, ప్రజలు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా ఏఎన్‌ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రేషన్ షాపులకు వచ్చిన పౌష్టికాహారం కిట్లను వెంటనే ప్రతి అంగన్వాడీ కేంద్రానికి చేరేటట్లు చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ వందశాతం పూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, వ్యవసాయ శాఖ జేడీ చంద్రానాయక్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 437 గ్రాముల బంగారు నగలు, 417 గ్రాములు వెండి రికవరీ
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కృష్ణారావు

రాయచోటి టౌన్, జనవరి 4: దక్షిణాది రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడే ఏడుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జిల్లా పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.21 లక్షల 87 వేల 500 విలువ గల 437 గ్రాముల బంగారం నగలు, 417 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ కృష్ణారావు మీడియాకు వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు జిల్లా మొట్టుపాల్యం, ఉత్తయంద్రం, మంతిపట్టం, చెట్టికుట్టై, వనియంబడి, అన్నానగర్, దేవాస్థనం తదితర ప్రాంతాలకు చెందిన కార్తికేయన్ మురగేంద్రన్, మోహన్‌రాజ్, శక్తివెల్, మురళి, దినగరన్, తిరుపతి, వెంకటేశ్, చిన్నపయ్యన్‌లు ఒక ముఠాగా ఏర్పడి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నేరాలకు పాల్పడుతూ సుమారు 7 పోలీస్‌స్టేషన్‌లలో 10 దొంగతనాలు చేసినట్లు గుర్తించామన్నారు. గత ఏడాది డిసెంబరు 23వ తేదీ గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల నడిమికండ్రిగ పంచాయతీ ప్యారంపల్లెలో ఒక ఇంటిలో పగటిపూట దొంగతనం చేసినట్లు కేసు నమోదైందన్నారు. దర్యాప్తులో భాగంగా అదేరోజు పెద్దమండెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడు పగటి దొంగతనాలు, తంబళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినట్లు కేసులు నమోదయ్యాయని తెలిపారు. దీంతో ప్రత్యేక నిఘాలో భాగంగా రాయచోటి సబ్ డివిజన్ డీఎస్పీ మహబూబ్‌బాషా పర్యవేక్షణలో వాయల్పాడు సీఐ సురేశ్‌కుమార్, గుర్రంకొండ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆదిలీప్‌కుమార్‌లు రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా గతంలో రాయచోటి సబ్‌డివిజన్ పరిధిలో కూడా ఇదేవిధంగా పగటి దొంగతనాలు జరిగినట్లు గుర్తించామన్నారు. నేరస్థలాలకు దగ్గరలో గల సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి అనుమానితుల ఫొటోలను సేకరించామన్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇటువంటి నేరాలకు పాల్పడే నిందితులను గుర్తించడంతో పాటు వారి ఆచూకీ తెలుసుకుని ఏడుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు గతంలో కూడా తమిళనాడు రాష్ట్రంలో చోరీ కేసుల్లో అరెస్టు అయి బయటకు వచ్చినట్లు తెలియజేశారు. వీరిపై జిల్లా పరిధిలోని గుర్రంకొండ, పెద్దమండెం, తంబళ్లపల్లె, కలకడ, వాయల్పాడు, లక్కిరెడ్డిపల్లె పోలీస్‌స్టేషన్‌లలో చోరీ కేసులు అయినట్లు వివరించారు. వీరిని కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలియజేశారు. చోరీ కేసులను ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన వాయల్పాడు సీఐ సురేశ్‌కుమార్, గుర్రంకొండ ఎస్ఐ దిలీప్‌కుమార్, ఏఎస్ఐ మోసెస్, హెడ్‌కానిస్టేబుల్ జగదీశ్, హోంగార్డు రాఘవ, టెక్నికల్ టీం హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ రాఘవ, వాయల్పాడు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుళ్లకు ఎస్పీ రివార్డులు అందజేసి అభినందించారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణారావు

ఓడీవోపీ అవార్డుతో పెరగనున్న మదనపల్లె ఖ్యాతి : కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 4: ఓడీవోపీ అవార్డుతో మదనపల్లె ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతుందని కలెక్టర్ పీఎస్ గిరీషా తెలిపారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ వారు వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ (ఓడీవోపీ) పథకంలో భాగంగా కలెక్టర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. అవార్డును కలెక్టర్ పీఎస్ గిరీషా తరపున జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి ఈనెల 3వ తేదీ న్యూఢిల్లీలో అందుకుని గురువారం కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక్కో జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని గుర్తించి ఆ ఉత్పత్తి విశిష్టతను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసేందుకు ఆ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ఓడీవోపీ అవార్డు ఇస్తారని తెలిపారు. ఈ అవార్డు దక్కడం వలన మదనపల్లె పట్టుచీరల ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెంది ఆ ఉత్పత్తికి మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు చాలా ఉపయోగపడటంతో పాటు చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్‌వో సత్యనారాయణ, చేనేత జౌళి శాఖాధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు అవార్డు అందచేస్తున్న హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ ఏడీ శ్రీనివాసరెడ్డి

నోటీసులకు బెదరం

- సమస్యలు పరిష్కరించేంతవరకు విధుల్లో చేరం
- ఉధృతమవుతున్న అంగన్వాడీల సమ్మె
- విధుల్లో చేరాలన్న కలెక్టర్ ప్రతుల దహనం
- సమ్మెలోనే మున్సిపల్ కార్మికులు



తంబళ్లపల్లెలో వాటర్ ట్యాంకు పైకి ఎక్కి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

రాయచోటి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు చెబుతున్నారు. 24 రోజులుగా సమ్మెలో ఉంటూ అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చినా, బెదిరించినా సమస్యలు పరిష్కరించేంతవరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీ నుంచి విధుల్లోకి చేరాలని కలెక్టర్ ఇచ్చిన నోటీసు ప్రతులను దహనం చేశారు. మదనపల్లె ఐసీడీఎస్ కార్యాలయం అంగన్వాడీలు విధుల్లో చేరాలని కలెక్టర్ ఇచ్చిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తామేమి అలవి కాని డిమాండ్లు కోరడం లేదని, జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. నిత్యం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలందించే తమకు గౌరవ వేతనం బదులు కనీస వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బి.కొత్తకోట ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తల నిరసన 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ చేతులను కట్టేసుకుని వినూత్న నిరసన చేశారు. వేతనాల పెంపు, గ్యాట్యూటీ అమలు, యాప్ రద్దుచేసి పనిభారం తగ్గింపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధనకు అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. గురువారం తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం, కురబలకోట మండలాల అంగన్వాడీలు, హెల్పర్లు తంబళ్లపల్లె మూడు రోడ్ల కూడలిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ యువనేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీలు కోసువారిపల్లె రోడ్డులోని వాటర్‌ట్యాంకు పైకి ఎక్కి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాయచోటిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గల అంబేడ్కర్ చిత్రపటం దగ్గర మోకాళ్ల మీద కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 24వ రోజులైనా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. లక్కిరెడ్డిపల్లెలో ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసు ప్రతులను దహనం చేశారు. రాజంపేటలో గురువారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటిలో కలెక్టరేట్ ఎదుట తాము ఆందోళన చేయడానికి వెళుతుంటే నడిరోడ్డుపై తమపై పోలీసులు దాడిచేసి మండుటెండలో మూడు గంటలపాటు నిలబెట్టి ఇబ్బందుల పాలు చేశారని తీవ్రంగా విమర్శించారు. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం ఇంత కక్షసాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు.

మున్సిపల్ కార్మికులు..

తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా రాజంపేట మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె గురువారం 9వ రోజుకు చేరింది. మున్సిపల్ వర్కర్స్ నాయకులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కళ్లుమూసుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 రోజులుగా తాము ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాయచోటిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్మికులు రాయచోటి మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండు, నేతాజీ సర్కిల్ మీదుగా నిరసన ర్యాలీ చేపట్టి నేతాజీ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



మదనపల్లెలో నోటీసు ప్రతులను దహనం చేస్తున్న అంగన్వాడీలు



రాజంపేటలో కళ్లు మూసుకుని ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు



వివాదాలకు నిలయమైన భూమి

'అంతా మాయ'పై విచారణ

- సమగ్ర నివేదిక ఇవ్వాలని డీఆర్‌వో, ఆర్డీవోలకు కలెక్టర్ ఆదేశాలు
- వివాదాస్పద భూమిపై ఇంటెలిజెన్స్, విజిలెన్స్ ఆరా

మదనపల్లె, జనవరి 4: మదనపల్లె శివారులోని ఖరీదైన బీకే పల్లె సర్వే నెంబరు-552పై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ పీఎస్ గిరీషా అధికారులను ఆదేశించారు. ఈ నెంబరులో జరిగిన అక్రమాలు, పొరపాట్లు, తప్పిదాలపై విచారణ చేపట్టాలని సూచించారు. బీకే పల్లె సర్వే నెంబర్-552-1, 2 సబ్ డివిజన్లలో మొత్తం 20.40 ఎకరాలు ఉండగా, అందులో ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. రికార్డుల్లో మార్పులు, చేర్పులు, పట్టాదారులను తొలగించడం, రికార్డులు మాయం చేయడం, ఒకరి స్థానంలో మరొకరి పేరు నమోదు చేయడం, తదితర సంఘటనలు చోటు చేసుకున్నాయి. వీటిపై అంతా మాయ, రికార్డులు తారుమారు, విభజనలో బీఎస్‌వో 34డీ నిబంధనలకు తూట్లు అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడింది. దీనిపై జిల్లా అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా సమగ్ర నివేదిక ఇవ్వాలని మదనపల్లె ఆర్డీవో ఎం.ఎస్.మురళి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో)ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సర్వే నెంబర్-552లో సబ్ డివిజన్లలో జరిగిన తప్పిదాలపై నివేదిక ఇవ్వాలని మండల సర్వేయర్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ షేక్ మహబూబ్‌చాంద్‌ను ఆర్డీవో ఆదేశించారు. ఇదిలా ఉండగా కథనం వెలువడిన మంగళవారం ఇంటెలిజెన్స్ పోలీసులు, విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రెవెన్యూ అధికారుల తీరుతో నష్టపోతున్న, ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. మదనపల్లె బైపాస్ రోడ్డు వెళుతున్న ఈ భూమి ధరకు రెక్కలొచ్చాయి. ఇక్కడ ఎకరా మార్కెట్ విలువ రూ.1.50 కోట్లు ఉండగా, అటు నాయకులు, ఇటు దళారుల కన్ను ఇక్కడి ప్రైవేటు భూములే కాదు..ప్రభుత్వ భూములపై పడింది. రెవెన్యూ అధికారుల సహకారంతో దళారులు రంగప్రవేశం చేశారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా రికార్డులు సృష్టించారు. దీనికి గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది అంతా ఇందుకు అనుగుణంగానే నడుచుకున్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా మదనపల్లె బైపాస్ రోడ్డుకు భూసేకరణ, సబ్ డివిజన్ నుంచి రెవెన్యూ రికార్డుల స్వరూపమే మారిపోయింది. మొదట్లో సర్వే నెంబరు-552-1, 2లో 20.40 ఎకరాలు ఉండగా, ఇందులో 552-1లో 16.64 ఎకరాలు, 552-2లో 3.76 ఎకరాలు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే తర్వాత రికార్డులే కాదు..సబ్ డివిజన్ల స్వరూపమే మారిపోయింది. దీంతో గతంలో అసైన్డ్, డీకేటీ పట్టాలు పొందిన రైతులు జాబితాలో లేకుండా తర్వాత కొందరు బినామీలు, నకిలీలు చేరిపోయారు. జాబితాలో ఉన్న రైతుల సబ్ డివిజన్లు మారిపోయాయి. దీనిని పరిగణలోకి తీసుకుంటే సర్వే నెంబరు.552-2లో మాజీ సైనికుడి పేరుతో ఉన్న 3.76 ఎకరాలు ఓ మంత్రి కుటుంబం కొనగోలు చేసిన భూమి సబ్ డివిజన్లు కూడా మారిపోనున్నాయి. ఇందులో వంకనూ పూడ్చేయగా, గుట్టను మార్చేయడంతో అంతా గందరగోళంగా మారింది. అలాగే ఏ-రిజిస్టర్, 4 రిజిస్టర్, సబ్ డివిజన్ స్కెచ్‌లు మారిపోయాయి. మంత్రి కుటుంబం కొనుగోలు చేసిన భూమిని 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు అప్పటి తహసీల్దార్ సి.కె.శ్రీనివాసులు సిఫార్సు చేయగా, కలెక్టర్ ఎన్‌వోసీ జారీ చేశారు. ఇదంతా రోజుల వ్యవధిలో జరిగిపోయింది. 2003 నాటి సబ్ డివిజన్..బీఎస్‌వో 34డీ నిబంధన ప్రకారం జరగలేదని చెబుతున్నారు. దీనిని పరిగణలోకి తీసుకుంటే, 552-2లోని సబ్ డివిజన్ నెంబర్లు కూడా మారిపోనున్నాయి. అదే ఇప్పుడు అటు రెవెన్యూ, ఇటు సర్వే శాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుప్పకూలిన రియల్ వ్యాపారం

- అగ్రిమెంట్లపైనే చేతులు మారుతున్న స్థలాలు
- వ్యాపారాలు లేక అప్పులకు వడ్డీలు పెరిగి లబోదిబోమంటున్న పెట్టుబడిదారులు


రైల్వేకోడూరు మండలంలో వేసిన ఇళ్ల ప్లాట్లు

రైల్వేకోడూరు, జనవరి 4: నియోజకవర్గమైన రైల్వేకోడూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. చాలా కాలంగా కేవలం అగ్రిమెంట్ల తోనే స్థలాలు చేతులు మారుతుండడంతో ప్లాట్ల క్రయ, విక్రయాలు ఆగిపోయాయి. దీంతో పెట్టిన పెట్టుబడులు నిలిచిపోయి రియల్ వ్యాపారులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే... నియోజకవర్గంలో వేలాది మంది కువైత్, బెహరిన్, దుబాయ్, మస్కట్, సౌదీ, మలేషియా తదితర దేశాలకు జీవనోపాధి కోసం వెళ్లి ఉన్నారు. అక్కడ సంపాదించుకున్న డబ్బులతో గతంలో ఇక్కడ ఇళ్ల ప్లాట్ల కొనుగోలు జోరుగా సాగేవి. కరోనా తర్వాత రియల్ వ్యాపారం మందగించింది. మైసూరివారిపల్లె, అనంతరాజుపేట గ్రామాల సమీపాల్లో ఎక్కువగా ఇళ్ల ప్లాట్లు వేసి ఉన్నారు. దీంతో ప్లాట్లు వేసిన రియల్ వ్యాపారులు డబ్బులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టారు. కానీ ఇందుకు వడ్డీలు పెరుగుతున్నాయే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని వ్యాపారులు వాపోతున్నారు. కరోనాకు ముందు రియల్ వ్యాపారం ముమ్మరంగా సాగినా.. ఆ తర్వాత పాతాళానికి పడిపోయింది. రైల్వేకోడూరు పట్టణం నుంచి గ్రామాలకు రియల్ వ్యాపారం పాకింది. ప్లాట్లు ముమ్మరంగా వేసినా క్రయ విక్రయాలు సాగడం లేదు. కేవలం అగ్రిమెంట్ల వరకే పరిమితమైంది. పూర్తి విక్రయం అయితే రియల్ వ్యాపారులకు మేలు జరుగుతుంది. కానీ అగ్రిమెంట్ల మీదే చేతులు మారుతుండడంతో పెట్టిన పెట్టుబడికి లాభాలు కనిపించడం లేదని రియల్ వ్యాపారులు వాపోతున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ప్లాట్లు తయారు చేయడమే కాకుండా ముందు భాగంలో ఆర్చీలు ఏర్పాటు, రోడ్లు, తాగు నీటి వసతి, చెట్లు, అనుమతులు తీసుకునే వరకు లక్షలు ఖర్చు చేస్తున్నారు. రైల్వేకోడూరు నుంచి రాజంపేట వైపు వెళ్లే మార్గం, తిరుపతి వెళ్లే మార్గంలో చాలా వరకు ప్లాట్లు వేసి ఉన్నారు. వ్యవసాయ భూముల్లో కూడా ప్లాట్లు వేస్తున్నారు. ఈ ప్లాట్లను పుల్లంపేట, చిట్వేలి మండల కేంద్రాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటారు. అయితే క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్లు ముమ్మరంగా సాగడం లేదు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు ఎక్కువగా తిరుపతిలో స్థిరపడుతుండడంతో రైల్వేకోడూరులో రియల్ వ్యాపారం పడిపోవడానికి ఒక కారణమైంది. దీంతో వ్యాపారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఇదిలా ఉంటే చాలా వరకు రెవెన్యూ శాఖ అనుమతులు లేక నిలిచిపోయి ఉన్నాయి.

రియల్ వ్యాపారం పడిపోయింది



రియల్ వ్యాపారం పడిపోయింది. తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. క్రయ, విక్రయాలు సక్రమంగా జరగడం లేదు. అగ్రిమెంట్ పైనే రియల్ వ్యాపారం జరుగుతోంది. క్రయ, విక్రయాలు సాగితేనే వ్యాపారం సాఫీగా జరుగుతుంది. డైరెక్టుగా రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. దీంతో రియల్ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

- చలపతి, రియల్ వ్యాపారి, రైల్వేకోడూరు

కరోనా తర్వాత వ్యాపారం మందగించింది



కరోనా తర్వాత రియల్ వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ఎక్కువ శాతం తిరుపతి వంటి నగరాల్లో ప్లాట్లు తీసుకుంటున్నారు. స్థానికంగా ఉండే వారు మాత్రమే రైల్వేకోడూరులో కొనుగోలు చేస్తున్నారు. అప్పులు తెచ్చి రియల్ వ్యాపారం మీద పెట్టుబడులు పెట్టిన చాలా మందికి వడ్డీలు కూడా గిట్టుబాటు కావడం లేదు.

- బాలాంజనేయులు, రియల్ వ్యాపారి, రైల్వేకోడూరు

జిల్లాలో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు


ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేస్తున్న దృశ్యం

సంబేపల్లె, జనవరి 4: జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుంచి రెండు గ్రామాల్లో ఫైలేరియా నిర్ధారణ రక్త పరీక్షలను రాత్రి సమయంలో సేకరిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సర్వే చేస్తున్నారని, ఇందులో భాగంగా సంబేపల్లెలో 5 టీంలు రాత్రి 8-11 గంటల వరకు 300 మందికి నైట్ బ్లడ్ సర్వే రక్త నమూనాలు సేకరించామన్నారు. రాయచోటి సబ్ యూనిట్ పరిధిలో సంబేపల్లె, దేవపట్ల, చిన్న మండెం, కొత్తపల్లె, యండపల్లె, మాధవరం, బోయపల్లి, టి.సుండుపల్లె, సిద్దారెడ్డిగారి పల్లె, మడితాడు గ్రామాల్లో 3 నుంచి 5వ తేదీ వరకు నైట్ బ్లడ్ సర్వే ద్వారా దాదాపు 3 వేల మందికి రక్తనమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్‌లో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర, మలేరియా సబ్‌యూనిట్ అధికారులు ప్రసాద్‌యాదవ్, జయరామయ్య, ఆరోగ్య అధికారులు, జీఎస్ రాణి, సదాశివరెడ్డి, కృష్ణవేణి, రవిశంకర్, వెంకటేశ్, వరలక్ష్మి, పద్మజ, పార్వతమ్మ, ప్రమీల, భాగ్య, మెహరూన్, ఎంపిహెచ్‌పీ సబ్రిన్, సాయిలీలా, ఆశాలు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

ఒంటిమిట్ట, జనవరి 4: మండల పరిధిలోని రాచగుడిపల్లె గ్రామంలో 15 రోజుల క్రితం భార్యను హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గురువారం ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు తెలిపిన వివరాల మేరకు.. భార్య అందే కృష్ణవేణిపై అనుమానం పెంచుకున్న భర్త అందే రామయ్య ఆమెతో తరచూ గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో డిసెంబరు 15న రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న భార్య తలపై రోకలిబడెతో దాడి చేయగా, ఆమె తీవ్రంగా గాయపడిందని, బంధువులు హుటాహుటిన తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డిసెంబరు 30న మృతి చెందిందన్నారు. అప్పటి నుంచి నిందితుడి కోసం గాలిస్తుండగా గురువారం రాచగుడిపల్లెలోని మూడురోడ్ల కూడలి వద్ద రామయ్యను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సీఐ తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు

సుండుపల్లె, జనవరి 4: సుండుపల్లె పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైనట్లు పోలీసులు గురువారం తెలిపారు. కేవీపల్లి మండలం తూమాదిగపల్లెకు చెందిన బెత్తంపూరి నాగరాజు రాయవరం సమీపంలోని మామిడికాయల మండీ దగ్గర ఉండగా రాయవరానికి చెందిన పఠాన్ ఇంతియాజ్‌తో పాటు మరో ఏడుగురు కిడ్నాప్ చేసి చంపాలని ప్రయత్నించారని, కులంపేరుతో దూషించడంతో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. నాగరాజు ఐదు సంవత్సరాలుగా రాయవరంలో నివాసం ఉంటున్నాడు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కడప (క్రైం), జనవరి 4 : కడప నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద గల 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రిమ్స్ పోలీసుస్టేషన్ సీఐ కె.రామచంద్ర, ఎస్ఐ పి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నాడన్న సమాచారం రాగానే రిమ్స్ సీఐ, ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఆ ప్రాంతంలో అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న నేతి కనకయ్యశెట్టి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతడి నుంచి సుమారు రూ.2 వేల విలువ గల ఓల్డ్ అడ్మిరల్, దారు హౌస్, అలబార్ హౌస్ తదితర కంపెనీలకు చెందిన 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

బంగారం చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

సింహాద్రిపురం, జనవరి 4: బంగారు నగల చోరీ కేసులో గురువారం ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సింహాద్రిపురం ఎస్ఐ ఎస్కే రోషన్ తెలిపారు. గురువారం మండలంలోని సుంకేసుల క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద ఉన్న సంచిలో సోదా చేయగా 26.5 గ్రాముల బంగారు గొలుసు, జత కమ్మలు, ఒక ఉంగరం లభించినట్లు తెలిపారు.

ఇటీవల జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లింగదారి అరుణ, సైమన్ ఇంటిలో బంగారు నగలు చోరీకి గురి కావడంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అతడిని విచారించగా జంగంరెడ్డిపల్లిలో జరిగిన చోరీ ఆ వ్యక్తి చేసినట్లు ఒప్పుకోవడంతో అతడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వల్లూరు, జనవరి 4 : కడప - తాడిపత్రి జాతీయ రహదారి తోళ్లగంగనపల్లె సమీపంలోని ముళ్లపొదల్లో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసుల సమాచారం మేరకు మృతదేహం ఐదారు రోజుల క్రితం చనిపోయినట్లు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఐ రామక్రిష్ణారెడ్డి అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

జూదరుల అరెస్టు

కడప (క్రైం), జనవరి 4 : కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో పాత బస్టాండు వద్ద రవీంద్రనగర్‌కు వెళ్లే బ్రిడ్జి కింద జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డికి అందిన సమాచారం మేరకు... గురువారం ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి బ్రిడ్జి కింద మంగతాయి జూదమాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి పేక ముక్కలు, రూ.51,810 నగదు స్వాధీనం చేసుకుని పోలీసు ప్రొసీడింగ్స్ మేరకు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జేబీ హాస్పిటల్‌లో రోబోటిక్ కీళ్ల మార్పిడి వైద్యసేవలు

- డాక్టర్ జహంగీర్ బాషా


శస్త్ర చికిత్స చేస్తున్న జహంగీర్ బాషా తదితరులు

కడప (సెవెన్‌రోడ్స్), జనవరి 4 : కడప నగరంలోని జేబీ హాస్పిటల్‌లో అత్యాధునిక రోబోటిక్ మెరుగైన వైద్యసేవలు అందించినట్లు ప్రముఖ కీళ్ల మార్పిడి నిపుణుడు డాక్టర్ జహంగీర్‌బాషా తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమెరికాకు చెందిన జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ వారి బ్రాంచ్ చెన్నైలో రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక రోబోటిక్ కీళ్ల మార్పిడిని మొట్టమొదటసారిగా కడపలో చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా ప్రజలకు ఎన్నో మెరుగైన వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. ఎంతోమంది వైద్య సేవల కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి ఎన్నో ఇబ్బందులకు గురై బాధపడుతున్నారని అటువంటి వారి కోసం మా జేబీ హాస్పిటల్‌లో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆడ శిశువును కాపాడుకుందాం : డీఎంహెచ్‌వో


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కొండయ్య

రాయచోటిటౌన్, జనవరి 4: ఆడశిశువులను కాపాడుకోవడం ద్వారా సృష్టిని రక్షించుకుందామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, స్కానింగ్ సెంటర్ల వైద్యులు వివిధ శాఖల అనుబంధ జిల్లా అధికారులకు గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టంపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అల్ట్రా సౌండ్ స్కానింగ్‌ను గర్భవతిగా ఉన్నప్పుడు ఆమెకు ఏవైనా గర్భస్థ పిండసమస్యలు ఉన్నాయేమోనని తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని, లింగ నిర్ధారణకు, భ్రూణ హత్యలకు వాడరాదని హెచ్చరించారు. ఏసీపీఎన్ డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాన్ని నిర్వహించే వారందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అనైతికంగా కేంద్రాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పీసీపీఎన్, డీటీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సమయానుగుణంగా రెన్యువల్ చేసుకోవాలని, లబ్ధిదారుల వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. పీసీపీఎన్ డీటీ జిల్లా ప్రోగ్రాం అధికారి దేవశిరోమణి మాట్లాడుతూ బేటీబచావో, బేటీపడావో కార్యక్రమంలో భాగంగా ఆడశిశువును రక్షించుకుందాం- మానవజాతి మనుగడకు కాపాడుదామన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఏరియా ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ కోటేశ్వరి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్‌హుస్సేన్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జయరాం, స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్‌హెచ్‌జీబీఎంఎస్ఎస్ ప్రతినిధి బీవీ రత్నం, ఫోర్డ్ ఫౌండేషన్ ప్రతినిధి లలిత, ప్రజాచైతన్య సంస్థ ప్రతినిధి చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారిణి చేయడమే ధ్యేయం

● డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

రామాపురం, జనవరి 4: స్వయం సహాయక సంఘాల సభ్యులను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం స్వయం సహాయక సంఘాలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పొదుపు సంఘాల్లో ఉండే మహిళలకు జీవనోపాధి పెంపొందించుకునేందుకు వారిని లక్షాధికారులను చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి కావాల్సిన ఉపాధి, ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. సంఘంలో ఉండే మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. మహిళలు తమకు వచ్చే రాబడితో జీవనోపాధులను పెంచుకోవాల్సి ఉంటుందని, ఒక్కో మహిళ ప్రతి నెల రూ.10 వేలు సంపాదించుకోవాలన్నారు. వెలుగు సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగునకు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు గంగార్జున, ధర్మరాజు, ఖాదర్‌వలి, దేవసేన, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి పౌరుడి కర్తవ్యం: ఆర్ఐ



ఓటు ప్రాధాన్యతపై మానవహారంగా ఏర్పడ్డ దృశ్యం

గాలివీడు, జనవరి 4: ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆర్ఐ ఆలాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండు వరకు విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి ఓటు ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఈఆర్‌వో రంగస్వామి ఆదేశానుసారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కౌట్ శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణ



యూనిఫామ్‌ను పంపిణీ చేస్తున్న సెక్రటరీ నరసింహారెడ్డి

గాలివీడు, జనవరి 4: స్కౌట్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం మండల కేంద్రంలోని బాలుర, బలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో, గాండ్లపల్లి, నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో పిల్లి నాగరాజ, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్‌బాషా, దుర్గేశ్వర్‌రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులచే ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు

ఓబులవారిపల్లె, జనవరి 4: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చిన్నఓరంపాడు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అయ్యలరాజుపల్లెలో స్పెషల్ క్యాంపు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ దస్తగిరి సాహెబ్ తెలిపారు. జనవరి 4 నుంచి 10వ తేది వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా మొదట సంజీవనగర్, మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి దేశభక్తి, సేవాగుణం, నాయకత్వ లక్షణాలు అలవర్చుకునేందుకు జాతీయ సేవా పథకం చక్కనైన వేదికని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, కళాశాల విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ చేతుల మీదుగా మొక్కలు నాటించారు.

ఆర్‌బీకేను ప్రారంభించిన ఎమ్మెల్యే

నందలూరు, జనవరి 4: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల సమూహం వద్ద నూతనంగా నిర్మించిన నందలూరు గ్రామ పంచాయతీ-1 రైతు భరోసా కేంద్రాన్ని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం పెన్షన్ కానుకను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోమిశెట్టి సునీత, టీడీపీ ఎస్సీ నాయకుడు మోడపోతుల రాము, మండల నాయకులు వెంకటసుబ్బారెడ్డి, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలను పర్మినెంట్ చేయాలి

రైల్వేకోడూరు, జనవరి 4: ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మాదరాజు గంగాధర్ తెలిపారు. గురువారం మండలంలోని తంబిళ్లవారిపల్లె ప్రభుత్వ ఆస్పత్రి సూపర్‌వైజర్ బాలక్రిష్ణంరాజుకు వినతిపత్రం సమర్పించారు ఆయన మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యూవిటీ సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా ఆశాలుగా పనిచేస్తున్న వారికి ఏఎన్ఎం, హెల్త్ సెక్రెటరీల నియామకాల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసమే సంకల్పయాత్ర

నందలూరు, జనవరి 4: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరుగుతోందని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కోడూరు ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నూకనినేనిపల్లె పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలన గురించి దేశవ్యాప్తంగా ఉన్న పల్లెల్లో సైతం పథకాల అమలు తీరుతెన్నుల గురించి అవగాహన కలిగించి, పథకాలు అందని అర్హులకు అందేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు



సుండుపల్లెలో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు, రాయచోటిలో మోకాళ్లపై నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, రైల్వేకోడూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు, ఆయాలు, రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

● 24వ రోజు సమ్మెలో మోకాళ్ల మీద కూర్చొని నిరసన తెలిపిన అంగన్వాడీలు

రాయచోటిటౌన్, జనవరి 4: సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకురాలు ఎస్.మస్రూన్‌బీలు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా గురువారం రాయచోటిలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలోని అంబేద్కర్ చిత్రపటం దగ్గర మోకాళ్ల మీద కూర్చొని 24వ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 24 రోజులైనా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం నాలుగు శాఖలతో తలకిందులుగా తపస్సు చేసినా కుదరలేదన్నారు. తమ ఆందోళనలకు రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు సిద్దమ్మ, విజయ, అరుణ, ఖాజాబీ, సుమలత, అరుణ, విజయమ్మ, రామాంజులమ్మ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ, పద్మజ, శంకరమ్మ, మంజుల, భూదేవి, సురేఖ పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేటలో అంగన్‌వాడీ దీక్షలు 24రోజులుగా కొనసాగుతున్నాయి. గురువారం అంగన్‌వాడీ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, అంగన్‌వాడీ నాయకురాళ్లు విజయ, శివరంజిని, ఈశ్వరమ్మ, అమరావతి, నాగలక్షుమ్మ పాల్గొన్నారు.

సుండుపల్లె: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు నాగేశ్వరి, మండల అధ్యక్షురాలు సుజాతలు తెలిపారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 24వ రోజు గురువారం మండలంలోని 14 గ్రామపంచాయతీల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకొని పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె: మండల వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు అనసూయమ్మ, కవిత, తోటి కార్యకర్తలతో కలిసి సమాన పనికి సమానవేతనం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం: మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కలెక్టర్ ఇచ్చిన జీవో ప్రతులను అంగన్వాడీలు నిప్పంటించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ల మీద కూర్చుని నిరసన తెలుపుతూ తాము న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం కక్షపూరితంగా వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: ప్రభుత్వం దిగి వచ్చే వరకు ఉద్యమాలు ఆగవని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.జయరామయ్య తెలిపారు. రైల్వేకోడూరులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని గురువారం భారీ ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో...

రాయచోటిటౌన్, జనవరి 4: మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, రాంబాబులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 10వ రోజు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లుగా మున్సిపల్ ఉద్యోగ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్ధించి వినతులు సమర్పించినా పరిష్కారం కానందున విసిగివేశారన్నారు. మున్సిపల్ కార్మికులు 10-15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దగా చేస్తున్నదన్నారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమల్లోకి నోచుకోవడం లేదన్నారు. ఈ సమ్మెతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిద్దయ్య, సిద్దమల్లు, అశోక్, రవికుమార్, వెంకట్రమణ, మంగమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

ఏం ఉద్ధరించారని బస్సు యాత్ర

● వైసీపీపై టీడీపీ, జనసేన నాయకుల ఫైర్



మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

రైల్వేకోడూరు, జనవరి 4: వైసీపీ నాయకులు ఏం ఉద్ధరించారని సామాజిక బస్సు యాత్ర నిర్వహించారో చెప్పాలని రైల్వేకోడూరు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మా శివ, పట్టణ అధ్యక్షుడు పోకల మణిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రైల్వేకోడూరు టీడీపీ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు పది నిమిషాలు నిరసనలు చేస్తే కేసులు పెడతారని, అదే అధికార పార్టీ వారు నడిరోడ్డు మీద కొన్ని గంటల పాటు సభలు, సమావేశాలు చేస్తే కేసులు ఎందుకు పెట్టలేదన్నారు. అధికార పార్టీ వారికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఏస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వెన్ను విరుస్తున్నారని తెలిపారు. విదేశీ విద్యలో అంబేడ్కర్ పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీశారని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటూ వైసీపీ ప్రభుత్వం ప్రగల్భాలు పలకడమే తప్పా చేసిందేమీ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 మంది దళితులు హత్యకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు పుల్లేల రమేశ్, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మెహతాజ్, మండల మహిళా నాయకురాలు ఇందిరమ్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామరాజు, చాకిరేవుకోన నీటి సంఘం మాజీ అధ్యక్షుడు సుబ్బరాఘవనాయుడు, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

కోడూరులో బస్సు యాత్ర విఫలం

వైసీపీ బస్సు యాత్ర విఫలమైందని రైల్వేకోడూరు జనసేన యువ నాయకుడు ముత్యాల కిషోర్, సీనియర్ నాయకులు గంధంశెట్టి దినకర్‌బాబు, ఉత్తరాది శివకుమార్‌లు తెలిపారు. గురువారం జనసేన పట్టణ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి వైసీపీ నాయకుల నోటి మాటల్లో తప్ప ఎక్కడా కార్యరూపం దాల్చలేదన్నారు. రూ.1600 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెప్పి ప్రజల్ని తప్పుదోవ పట్టించారని, అధికారంలోకి రావాలనే తపన తప్ప ఎక్కడా వాస్తవాలు లేవన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు జగన్ మేలు చేశాడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రతో ప్రయాణికులు తీవ్రంగా ఇక్కట్లు పడ్డారని తెలిపారు. వైసీపీని రానున్న ఎన్నికల్లో చిత్తు, చిత్తుగా ప్రజలు ఓడిస్తారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అంకిశెట్టి మణి, దళిత నాయకులు నగిరిపాటి మహేష్, కొండేటి రమణ, గిరిధర్, గుండుమల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అభ్యర్థుల మార్పు: చమర్తి



విలేకర్లతో మాట్లాడుతున్న చమర్తి

రాజంపేట, జనవరి 4: ఓటమి భయంతోనే సీఎం జగన్‌రెడ్డి అభ్యర్థుల మార్పు చేస్తున్నారని, ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో వైసీపీ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. జగన్‌రెడ్డి తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సాయశక్తులా పనిచేస్తున్నప్పటికీ అది నెరవేరే ప్రశ్నే లేదన్నారు. ఇప్పటికే 38 మంది సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గ కేంద్రాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం తథ్యమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్‌రెడ్డి మొహంలో అధికారం కోల్పోతామన్న భయం పట్టుకుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర అభివృద్ధి పదేళ్లు వెనక్కి పోయిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా విధ్వంసాలు సృష్టించి ఏ మొహం పెట్టుకొని వైసీపీ నేతలు వస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

బీసీలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ

● బీసీ నేత తాటి సుబ్బరాయుడు

నందలూరు, జనవరి 4: బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాటి సుబ్బరాయుడు అన్నారు. గురువారం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరి జయహో బీసీ వర్క్‌షాపులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం సూచన మేరకు ఈ వర్క్‌షాపుకు వచ్చినట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు యాదవులకు టీటీడీ చైర్మన్ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలపై అనేక తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి చుక్కా యానాది, మండల ఉపాధ్యక్షుడు చామంతి పెంచలయ్య, నాయకులు నరేంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు ప్రారంభం

నందలూరు, జనవరి 4: స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ విక్టరీ ఓవన్ రోవర్స్ స్కౌట్ గ్రూపు సంస్థ ఆధ్వర్యంలో రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ సంస్థ 25వ వార్షికోత్సవ సందర్భంగా అధ్యక్షుడు వేపగుంట శ్యామ్‌రాజ్ సారథ్యంలో నిర్వహించిన పోటీలను ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రాజ్ మాట్లాడుతూ 4, 5, 6, 7వ తేదీల్లో వ్యాసరచన, వక్తృత్వ, సైన్స్‌ఫెయిర్, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీఎస్ సంస్థ అధ్యక్షుడు ఆర్ముగం విశ్వనాథ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లోకమాన్, సింగ్, రౌఫ్‌బాష, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం-ప్రకృతిపై అవగాహన

రాజంపేట, జనవరి 4: రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మదనపల్లె ప్రకృతి వనం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంసీవీ ప్రసాద్ ఆరోగ్యం-ప్రకృతిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యపు అలవాట్లు పాటించాలన్నారు. అలాగే వ్యాయామం, సరైన ఆహారం, పప్పుధాన్యాలు తీసుకోవడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవితాన్ని సాధించవచ్చన్నారు. ఇతరులతో స్థాయిని, గొప్పతనాన్ని పోల్చుకోకుండా అసూయ, కోపం పెంచుకోకుండా సాధారణ జీవితాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ యల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్ఎంవీ నారాయణ, సీఎస్ఈ విభాగాధిపతి సుబ్బారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ఓబులపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

రాయచోటి(కలెక్టరేట్), జనవరి 4: సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబరు 20 నుంచి చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 16వ రోజుకు చేరింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపేందుకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి. సమగ్ర శిక్ష ఉద్యోగులను బుధవారం స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా ఉన్నతాధికారుల సమీక్షలో కేజీబీవీ మహిళా ఉద్యోగులకు సంబంధించి షోకాజు నోటీసులు తీసుకున్న ఉద్యోగులను టర్మినేషన్ చేసిన వారి స్థానంలో ఇంతకు మునుపు ఉన్న మెరిట్ వారికి ఆర్డర్స్ ఇవ్వాలని అధికారులకు సూచించడం తగదన్నారు. మహిళల మనోభావాలను దెబ్బతీసి భయబ్రాంతులకు గురిచేయడమేనన్నారు. విద్యాశాఖలో ఉండి ఒక రాజకీయ నాయకుడిగా మాట్లాడడం బాధాకరమని తెలిపారు. ఈ క్రమంలో రోడ్ల మీద కూర్చుని భోజనం చేయడంతో పాటు షోకాజు నోటీసులను, టర్మినేషన్ ఆర్డర్స్‌ను మంటలో వేసి దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అవినీతిని వెలికితీస్తాం : బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

రైల్వేకోడూరురూరల్, జనవరి 4: రైల్వేకోడూరు ఎమ్మెల్యే దోపిడీ, అవినీతిని వెలికి తీస్తామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ తెలిపారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆదివారం మైసూరువారిపల్లె పంచాయతీ జాతీయ ప్రధాన రహదారి వద్ద నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యాలయం ప్రారంభానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యదర్శి అండమాన్ నికోబార్ ఇన్‌చార్జి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి బిత్రా శివనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదినారాయణరెడ్డి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేశ్, తదితర పార్టీ ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులతో కలిసి మంగంపేట సందర్శించి మైనింగ్‌లో జరుగుతున్న అవినీతిపై కార్యాచరణ రూపొందించి జాతీయ అధికారులకు నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొరముట్ల దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణవర్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం చెంగల్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారావు, తోట శ్రీనివాసులు, జోగినేని సుబ్బారావు, గడికోట సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న : గంటా చైత్ర



పేదలకు అన్నదానం చేస్తున్న గంటా చైత్ర

రాజంపేట, జనవరి 4: అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అందువల్లే స్వర్గీయ ఎన్టీఆర్ పేదవానికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్ప సందేశంతో ఉచితభోజన సౌకర్యాన్ని అందిస్తున్నామని టీడీపీ నాయకుడు గంటా నరహరి సతీమణి చైత్ర పేర్కొన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో గంటా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో ఆమె పాల్గొని పేదలకు ఉచిత భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది పేదలకు ఉచిత అన్నదానాన్ని వడ్డించారు. ఆమె మాట్లాడుతూ తన భర్త నరహరి మంచి ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్‌ల ఆశీస్సులతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి ఉచిత భోజన సౌకర్యం కల్పించడం తమకు పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, సిద్ధవటం నాయకులు నాగమునిరెడ్డి, శాంతియువజన సంఘం అధ్యక్షుడు చీనేపల్లె చెంగయ్య, ఆర్యవైశ్య నాయకులు సునీల్, మన్సూరు మైనార్టీ నాయకులు షేక్ మహమ్మద్ అలీ, ఇషాక్, గంజి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సంఘ్ నుంచి యూనియన్‌లో చేరిక

నందలూరు, జనవరి 4: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్ డివిజనల్ సెక్రటరీ ఎస్.విజయ్ కుమార్ సమక్షంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నుంచి మజ్దూర్ యూనియన్‌లో సిగ్నల్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తున్న వీరయ్య చేరినట్లు స్థానిక బ్రాంచ్ చైర్మన్, సెక్రటరీలు గోపినాథ్, కొనిశెటిట్ట విశ్వనాథ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య గురువారం మాట్లాడారు.

7న శోభాయాత్ర

నందలూరు, జనవరి 4: ఈ నెల 7న హిందూ చైతన్య వేదిక, శ్రీరామ సేవా సమితిల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్ పేర్కొన్నారు. 22న అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా ఈ శోభయాత్ర జరగనుందన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడారు.

కూచివారిపల్లెలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

రాజంపేటటౌన్,జనవరి 4: మండలంలోని కూచివారిపల్లెలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బనరసయ్యనాయుడు ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీ ఖాదర్‌బీ, జనరల్ సెక్రటరీ కేశవ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో నాగమునిరెడ్డి, సుబ్బరాయుడు, ఖాదరయ్య పాల్గొన్నారు.

తప్పును గుర్తించడమే మేధావుల పని



శివరామకృష్ణతో రాజంపేట న్యాయవాదులు

రాజంపేట, జనవరి 4: తప్పును తప్పుగా ఎత్తి చూపి వారిని సన్మార్గంలో నడపడమే మేధావుల ధర్మమని బద్వేలు మాజీ ఎమ్మెల్యే శివరామకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన రాజంపేటకు వచ్చిన సందర్భంగా న్యాయవాదులు సత్కరించారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రిషికేష్‌లో స్వామిదయానంద్ ఆశ్రమంలో సన్యాసం స్వీకరించి అక్కడే నివసిస్తూ ఓ ప్రైవేటు కార్యక్రమం సందర్భంగా రాజంపేటకు వచ్చారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో మాట్లాడుతూ అన్యాయం, అధర్మం జరిగినప్పుడు మేధావులు న్యాయం వైపు నిలబడాలన్నారు. అన్యాయాన్ని సహిస్తూ పోతే అక్రమాలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సుదర్శన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, రవీంద్ర, కృష్ణకుమార్, వల్లభరావు, లక్ష్మీనారాయణ, ఆనందకుమార్, మోహన్, మల్లికార్జున, శోభారాణి పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పుల్లంపేట, జనవరి 4: స్థానిక ఎంఆర్‌సీలో గురువారం యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను డిప్యూటీ డీఈవో వరలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని వివరాలు, జీవోలు ఆ డైరీలో ఉంటాయన్నారు. ఎంఈవో చక్రధర్‌రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యాభివృద్ధికి యూటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షుడు పి.సాంబశివరావు, కార్యదర్శి ఎస్‌వి రమణ, రమణమూర్తి, వరదారెడ్డి, కొండా రవి, హుస్సేన్, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పొలం కంచెలో ఇరుక్కుని జింక మృతి



శాంతిపురం, జనవరి 4: పొలం కంచెలో ఇరుక్కుని ఓ జింక మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో వెంకటేపల్లె గ్రామ సమీపంలోని యల్లమ్మ దేవాలయం దగ్గర మామిడి తోటలో నుంచి ఓ జింక శాంతిపురం - సోగడబల్ల గ్రామీణ రహదారి దాటుతోంది. ఈ క్రమంలో మరో వైపు ఎత్తయిన కంచెను దాటడానికి వేగంగా వెళ్లి అందులో ఇరుక్కుని చనిపోయింది. రోడ్డులో వెళ్లే ప్రయాణికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. డీఆర్వో పుల్లయ్య తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. జింక కళేబరాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లారు. వెటర్నరీ డాక్టరు అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం పోస్టుమార్టం పూర్తిచేసి.. దహనం చేస్తామని డీఆర్వో తెలిపారు.

విద్యార్థిని అదృశ్యం


అమ్ము

పాలసముద్రం, జనవరి 4: పాలసముద్రం మండలం తిరుమలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అమ్ము బుధవారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. ఈ మేరకు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నరసింహాపురం పంచాయతీ అయ్యవారి కండ్రిగకు చెందిన రాము, పంకజవల్లి దంపతుల కుమార్తె అమ్ము 8వ తరగతి చదువుతోంది. వీరి గ్రామానికి, పాఠశాలకు మధ్య రెండు కిలోమీటర్లకుపైగా దూరం ఉంది. బుధవారం సాయంత్రం ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆమె సహచర విద్యార్థులను విచారించారు. పలమనేరుకు చెందిన వీరి దూరపు బంధువు గోవిందమ్మ.. గ్రామానికి కొంత దూరంలో ఆటోలో అమ్మును తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు గోవిందమ్మకు ఫోను చేయగా.. స్విచ్‌ఆఫ్ వచ్చింది. దీంతో కంగారుపడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌చార్జి ఎస్‌ఐ షేక్షావలి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు పలమనేరు వెళ్లి విచారించగా, అక్కడ గోవిందమ్మ ఇంటికి తాళాలు వేసి ఉన్నాయి. కేసు దర్యాప్తులో ఉంది.

పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య


రసజ్ఞ (ఫైల్ ఫొటో)

పలమనేరు, జనవరి 4: పలమనేరు మహిళా పాలిటెక్నిక్‌లో ట్రిపుల్‌ఈ చదువుతున్న రసజ్ఞ(17) గురువారం ఉదయం హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పలమనేరు మండలం శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన రసజ్ఞ ఈనెల 3వ తేదీన కళాశాలకు వచ్చింది. గురువారం ఉదయం తనకు ఆరోగ్యం సరిగా లేదని సెలవు చీటీ పంపింది. తోటి విద్యార్థులందరూ కళాశాలకు వెళ్లాక హాస్టల్ గదిలోనే ఉరేసుకుంది. విషయం తెలుసుకున్న కళాశాల సిబ్బంది ఆమెను వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థిని మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని శవపరీక్షకు తరలించి, పలమనేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె


కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

చిత్తూరు (సెంట్రల్), జనవరి 4: రెగ్యులర్, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ ముందు చేపట్టిన సమ్మె గురువారానికి 16వ రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కరించే వారకు సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. వీరికి మద్దతు తెలిపిన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నరసింహ, జిల్లా అధ్యక్షుడు గంగరాజు, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్‌లు ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించారు. సమ్మెలో జేఏసీ నాయకులు చందు, హరి, దేవరాజులు, శ్రీనివాసులు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వేదికగా పింఛన్ల సభ


లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి తదితరులు

చిత్తూరు (సెంట్రల్), జనవరి 4: సామాజిక పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని అధికార పార్టీ ప్రచార వేదికగా మార్చుకుంది. ప్రభుత్వం అందించిన ప్రయోజనాలను గుర్తుంచుకుని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకే ఓటేసి గెలిపించాలని ప్రజాప్రతినిధులు, నాయకులు కోరారు. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ షన్మోహన్ అధ్యక్షతన గురువారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రూ.3 వేల పింఛను జగనే ఇస్తున్నారని.. అందుకని వైసీపీకి ఓటేయాలని ప్రభుత్వ కార్యక్రమంలో కోరడం విమర్శలకు తావిచ్చింది. తమకు కలిగిన ప్రయోజనం వివరించాలని పలువురు మహిళలను వేదికపైకి పిలవగా వారు ముక్తసరిగా 'స్క్రిప్టు' వినిపించి వెళ్లారు. జిల్లాలోని 2,76,008 పింఛనుదారులకు రూ.80.90 కోట్లు మొత్తాన్ని అందించనున్నారు. చిత్తూరు నియోజకవర్గం సంబంధించి మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, కలెక్టర్ షన్మోహన్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ సురేష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ ఛైర్‌పర్సన్ శైలజారెడ్డి, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు తులసి, రాధమ్మ, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, టీటీడీ మాజీ సభ్యుడు అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో పండుగ ఎద్దు మృతి



రామకుప్పం, జనవరి 4: రామకుప్పం మండలం గిడ్డపల్లెలో వెంకటేశ్ అనే రైతుకు చెందిన పండుగ ఎద్దు శుక్రవారం పాముకాటుకు గురై మృతి చెందింది. జిల్లాతోపాటు, తమిళనాడులో జరిగిన పలు మైలారు పండుగల్లో మెరుపు వేగంగా దూసుకెళ్లి ఈ ఎద్దు వెంకటేశ్ ఎన్నో బహుమతులు తెచ్చిపెట్టింది. రెండు నెలల క్రితం తమిళనాడువాసులు రూ.10లక్షలకు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చినా విక్రయించలేదని వెంకటేశ్ తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.31 కోట్లు

తిరుమల, జనవరి4(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.31 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం లెక్కించి గురువారం ఉదయం ప్రకటించింది. ఇక, బుధవారం 65,514 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 20,394 మంది తలనీలాలు సమర్పించారు.

నేడు డయల్ యువర్ టీటీడీ ఈవో

తిరుమల అన్నమయ్య భవన్‌లో శుక్రవారం డయల్ యువర్ టీటీడీ ఈవో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలు, సూచనలు, ఫిర్యాదులపై టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డితో నేరుగా మాట్లాడవచ్చు. దీనికోసం 0877 2263261 నంబరును సంప్రదించాల్సి ఉంటుంది.

ఎవరికి టికెట్ వచ్చినా గెలిపించుకుందాం

● తిరుపతిలో బలిజ ప్రముఖుల సమావేశంలో తీర్మానం

తిరుపతి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఈనెలాఖరున భారీ ఎత్తున వనభోజనాలు నిర్వహించాలి.. వచ్చే ఎన్నికల్లో సామాజికవర్గం నుంచీ ఎవరికి టికెట్ దక్కినా కలసికట్టుగా గెలిపించుకోవాలి... ఇవీ గురువారం తిరుపతిలో జరిగిన బలిజ ప్రముఖుల సమావేశంలో చేసిన తీర్మానాలు.తిరుపతి ఎన్‌జీవోకాలనీలోని బాస్ (బలిజ అభ్యుదయ సేవా సంఘం) కార్యాలయంలో టీడీపీ నేత ఊకా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బలిజ సామాజికవర్గానికి చెందిన పలువురు ముఖ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏటా నిర్వహించే తీరులోనే ఈ ఏడాది కూడా వనభోజనాలు నిర్వహించే విషయమై తొలుత చర్చించారు. తిరుపతి నగరంతో పాటు చంద్రగిరి, శ్రీకాళహస్తి, జీడీనెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లి, పీలేరు, రైల్వే కోడూరు తదితర ప్రాంతాల నుంచీ కూడా భారీ ఎత్తున బలిజ సామాజికవర్గాన్ని వనభోజనాలకు ఆహ్వానించాలని నిర్ణయించారు. కనిష్టంగా పది వేల నుంచీ గరిష్టంగా పదిహేను వేలమందితో ఘనంగా జరపాలని నిశ్చయించారు. ఎక్కడ నిర్వహించాలన్న దానిపై ఒకటి రెండు స్థలాలు చూశాక నిర్ణయం తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా ఎన్నికలు రెండు నెలల సమీపానికి వచ్చిన నేపథ్యంలో రాజకీయంగానూ చర్చ జరిగింది. టీడీపీ, జనసేన పార్టీల నడుమ పొత్తు కుదిరిన నేపథ్యంలో ఉమ్మడి అభ్యర్థిగా బలిజల్లో ఎవరికి అవకాశం వచ్చినా అందరూ కలసికట్టుగా గెలిపించుకోవాలన్న ప్రతిపాదన వచ్చిందని, సమావేశానికి హాజరైన ముఖ్యులందరూ ఈ ప్రతిపాదనను ముకుమ్మడిగా ఆమోదించినట్టు తెలిసింది. వైసీపీలో బలిజ సామాజికవర్గానికి ఎమ్మెల్యే టికెట్ అవకాశం లేని నేపథ్యంలో టీడీపీ, జనసేన పార్టీల్లోనే అవకాశాలున్నాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడినట్టు సమాచారం. అందువల్లే సమావేశానికి ప్రధానంగా ఆ రెండు పార్టీలకు చెందిన నాయకులు అందరూ హాజరైనట్టు తెలిసింది. రాజకీయపరమైన చర్చలకు, నిర్ణయాలకు సంబంధించి తరచూ సమావేశం కావాలని, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని తీర్మానించుకున్నట్టు తెలిసింది. కాగా సమావేశానికి టీడీపీ నుంచీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊకా విజయ్‌కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, జనసేన నుంచీ డాక్టర్ హరిప్రసాద్, కిరణ్ రాయల్, ఎడిఫై స్కూలు కరస్పాండెంట్ ప్రణీత్ తదితరులతో పాటు పలువురు రిటైర్డు ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

గ్రామకంఠంలో పునాదులు

● అధికార పార్టీ నేతల చర్యను అడ్డుకున్న గ్రామస్తులు
● అధికారులకు ఫిర్యాదు


పునాది పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

శాంతిపురం, జనవరి 4 : రాళ్లబూదుగూరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం పక్కన ఉన్న కొండగుట్టలోని గ్రామకంఠాన్ని అధికార పార్టీకి చెందిన ఒకరు ఆక్రమించారు. ఇంటి పునాదులు నిర్మిస్తుండగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గురువారం వెళ్లి అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా దేవాలయానికి, కోనేరుకు మధ్య ఎటువంటి అడ్డంకులు ఉండకూడదనే ఈ గ్రామకంఠంలో ఎవరూ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని తీర్మానించుకున్నామని తెలిపారు. అటువంటిది ఎవరి అనుమతిలో ఇంటి నిర్మాణం చేపడుతున్నారంటూ నిలదీశారు. దాంతో ఆక్రమణదారులు పనులు ఆపేసి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలంటూ రెవెన్యూ అధికారుల వద్దకెళ్లారు. ఇది తెలుసుకున్న గ్రామస్తులు కూడా మండల సచివాలయం వద్దకు చేరుకుని కొండగుట్టలోని గ్రామకంఠంలో ఎవరికీ ఎలాంటి ఇంటి స్థలాలకు కానీ, ఇతర నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్ కొలేష్‌కు విజ్ఞప్తి చేశారు. అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని కోరారు. అలాగే స్థానిక సర్పంచ్ లక్ష్మికి కూడా విన్నవించుకున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇలాంటి ఆక్రమణలు చేయడం సరికాదని గ్రామస్తులు జి.శ్రీనివాసులు, ఎంబీ గోవిందరాజులు, ఎంఆర్ నారాయణ, కేవీ కృష్ణమూర్తి, రామప్ప, అరుణకుమార్, శ్రీనివాసులుగౌడు, బసవరాజు, ఆర్ఎస్ మణి, జయరాజ్, కుమార్ తదితరులు మండిపడ్డారు.

సర్పంచులకు నిధులు, గౌరవమేదీ?

● రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శ


వెదురుకుప్పం మండలం సీఆర్‌కండ్రిగలో కరపత్రమిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత చింతామోహన్

శ్రీరంగరాజపురం/వెదురుకుప్పం, జనవరి 4: రాష్ట్రంలోని సర్పంచులకు వైసీపీ ప్రభుత్వం నిధులు, గౌరవం, గుర్తింపు ఇవ్వలేదని కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. శ్రీరంగరాజపురం మండలం 49.కొత్తపల్లెమిట్టలో గురువారం జరిగి 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' కార్యక్రమంలో భాగంగా ఆయన కరపత్రాలు పంచి.. మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక చాలామంది చదువు మానేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, మండల అధ్యక్షుడు తులసిమణి, మహిళా నేత చందురాణి, మణికృష్ణ, కన్నన్, సుబ్బరాయులు, పుష్పరాజ్, బుజ్జిరెడ్డి, నారాయణ, పరదేశి, రాణియాదవ్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, వెదురుకుప్పం మండలం సీఆర్‌కండ్రిగలోనూ చింతా మోహన్ పర్యటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. దళిత, గిరిజనులకు చెందాల్సిన సంక్షేమ పథకాలను పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ షర్మిల పార్టీలో చేరడం శుభపరిణామని పేర్కొన్నారు. జిల్లా నేతలతో పాటు పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సోడెం నరసింహులు, జీడీనెల్లూరు అసెంబ్లీ కన్వీనర్ నారాయణస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు కందుకూరి హుమేశ్, నేతలు మునికృష్ణ, బుల్లెట్ రవి, సర్పంచి పోటుగారి లలిత తదితరులు పాల్గొన్నారు.

'హిందూ సనాతన ధర్మం చాలా గొప్పది'


పుంగనూరులో ర్యాలీ చేస్తున్న హిందూ జాగరణ సమితి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు

పుంగనూరు, జనవరి 4: 'హిందూ సనాతన ధర్మం చాలా గొప్పది. ప్రతి ఒక్క హిందువు ఐక్యంగా ఉంటూ.. ఎక్కడ ఆలయాలపై దాడులు జరిగినా ప్రతిఘటించాలి' అని హిందూ చైతన్య ధర్మ ప్రచార సేవక్ రాధా మనోహర్‌దాస్ పిలుపునిచ్చారు. గురువారం పుంగనూరు హిందూ జాగరణసమితి, ఆర్ఎస్ఎస్, బీజేపీ తదితరులు రాధామనోహర్‌దాస్‌తో కలసి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇటీవల పుంగనూరు ఏటిగడ్డపాళ్యం ధనకొండగంగమ్మ ఆలయంపై రాళ్లు, చెప్పులు, కర్రలు విరిసి పలువురు దళితులపై దాడి చేయడంతో ఆలయాన్ని సందర్శించి, బాధితులతో మాట్లాడేందుకు సిద్ధమయ్యారు. కానీ రాధామనోహర్‌దాస్, హిందువులు ర్యాలీగా వెళితే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని పోలీసులు ఆలయం వద్దకు వెళ్లడానికి అనుమతి ఇవ్వలేదు. దాంతో వారు శ్రీకళ్యాణ వెంకటరమణస్వామిని దర్శించుకుని తూర్పు మొగసాల చాముండేశ్వరి అమ్మవారి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏటిగడ్డపాళ్యం దళితులు, మహిళలతో దాస్ మాట్లాడారు. పోలీసుల సూచనతో గంగమ్మ ఆలయం వద్దకు వెళ్లలేదన్నారు. మరోసారి దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్రిమూర్తిరెడ్డి, శివకుమార్, పరమేశ్, నానబాలకుమార్, బాబు, శ్రీనివాసలు తదితరులు పాల్గొన్నారు.

'చాట్‌బాట్'తో చోరీ అయిన సెల్‌ఫోన్ల రికవరీ : ఎస్పీ


రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చౌడేపల్లె, జనవరి 4: చాట్‌బాట్ ద్వారా చోరీ అయిన సెల్‌ఫోన్లను రికవరీ చేస్తున్నట్లు చిత్తూరు ఎస్పీ రిశాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. 'సెల్‌ఫోన్ చోరీ అయినవారు వెంటనే 94409 00004 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత వెల్‌కమ్ చిత్తూరు పోలీస్ పేరున ఓ లింకు వస్తుంది. ఆ లింకులో గూగుల్ ఫార్మాట్ ఓపెన్ అవుతుంది. అందులో సెల్‌ఫోన్ తాలూకు వివరాలు నమోదు చేయాలి ఇది ఓ పద్ధతి, రెండో పద్ధతిలో సీఈఐఆర్ (ఇంటిగ్రేటెడ్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) ద్వారా వివరాలు నమోదు చేయొచ్చు' అని ఎస్పీ వివరించారు. ఈ విషయాలు తెలియనివారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయొచ్చన్నారు. చౌడేపల్లె బస్టాండులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరో వారంలో చౌడేపల్లెకు మరో ఎస్ఐని నియమించనున్నట్లు చెప్పారు. పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, పుంగనూరు రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ వాసు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 4: జిల్లా ప్రజాపరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 6న జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి గురువారం తెలిపారు. తదుపరి సమావేశ తేదీని త్వరలో తెలియజేస్తామని వివరించారు.

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

కలికిరి, జనవరి 4: అప్పులు పెరిగిపోతున్నా మద్యానికి బానిసైన భర్తను భార్య మందలించిందన్న మనస్థాపంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్ఐ మధుసూదనాచారి తెలిపిన వివరాల మేరకు బాలయ్యకుంటవడ్డెపల్లెకు చెందిన బి.అమరనాథ్ (37) అప్పులు పెరిగిపోతున్నాయనే బాధతో మద్యానికి బానిసయ్యాడు. ఇలా తాగుడుకు బానిసైతే అప్పులెలా తీర్చాలని భార్య మందలించింది. దీంతో భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. మనస్థాపానికి గురైన అమరనాథ్ బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. ఎంత పిలిచినా పలకకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకుని వేలాడుతున్న అమరనాథ్‌ను వెంటనే కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు. శవ పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు చెప్పారు.

వృద్ధురాలు ఆత్మహత్య

కలికిరి, జనవరి 4: వయోభారానికి తోడు వివిధ రకాల జబ్బులు చుట్టుముట్టడంతో వాటికి భయపడిన బి.ఓబులమ్మ (83)అనే వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని మునేళ్ళపల్లె గ్రామానికి చెందిన బి.ఓబులమ్మ వయోభారానికి తోడు కీళ్ళ నొప్పులు, అల్సర్ వ్యాధితో బాధపడుతోంది. వాటి నుంచి ఉపశమనం కలుగకపోవడంతో విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అనంతరం విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఓబులమ్మను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు తిరుపతి రూయా ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ గురువారం ఆసుపత్రిలో మరణించింది. ఈ నేపథ్యంలో మృతురాలి కుమారుడు బి.భాస్కర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ కొండప్ప తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లె టౌన్, జనవరి 4: కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్యకుయత్నించింది. మదనపల్లె మండలం సీటీఎం-2 పంచాయతీ నల్లగుట్లవారిపల్లెకు చెందిన వేణు భార్య నందిని(26) గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు ఆమెను మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. ఆస్పత్రి అవుట్‌పోస్టు పోలీసులు మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం అందించారు.

వ్యక్తిపై దాడి కేసులో ఇద్దరికి జైలు

మదనపల్లె టౌన్, జనవరి 4: ఓ వ్యక్తిపై మరో ఇద్దరు దాడి చేసి గాయపరచిన కేసులో మదనపల్లె అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇద్దరికి జైలు శిక్ష విధించింది. ఏపీపీ ఉమాదేవి కథనం మేరకు.. బి.కొత్తకోట మండలం గట్టు పంచాయతి రెడ్డివారిపల్లెకు చెందిన ఎస్.శివారెడ్డిపై 2021 సంవత్సరంలో కురబలకోట మండలం చెన్నామరిమిట్టకు చెందిన మహదేవరెడ్డి కుమారుడు బి.రెడ్డిశేఖర్‌రెడ్డి కుటుంబ కలహాలతో గొడవకు దిగాడు. ఈ ఘర్షణలో తన వెంట వచ్చిన చిన్నరెడ్డెప్పతో కలసి శివారెడ్డిపై దాడి చేసి గాయపరిచారు. అప్పట్లో బాధితుడు బీకొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు మదనపల్లె రెండవ ఏజేసీజే కోర్టులో విచారణ జరిగింది ఈ క్రమంలో నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయాధికారి నిందితులైన రెడ్డిశేఖర్‌రెడ్డికి 9 నెలల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.2,500 జరిమానా విధించారు. అలాగే రెండో నిందితుడైన చిన్నరెడ్డెప్పకు 8 నెలల సాధారణ జైలు శిక్ష, రూ.1,500 జరినామా విధించారు.

మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

కలకడ, జనవరి 4:అక్రమం గా మద్యం విక్రయిస్తున్న పఠాన్ సయ్యద్‌బాషాను గురువారం అరెస్టు చేసిన ట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో అతను 37 మద్యం బాటిళ్లను కలిగి ఉండగా పట్టుకొన్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పింఛన్లు పంపిణీ

పెద్దమండ్యం, జనవరి 4: పెద్దమండ్యం ఎంపీడీవో కార్యాలయ అవరణలో గురువారం ప్రభుత్వం పెంచిన పింఛన్‌లను లబ్ధిదారులకు తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ కడప సుధహరరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ రైతులు ధాన్యం నిల్వలకు ఫ్రీ గోడౌన్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్, జడ్పీటీసీ సభ్యురాలు పీరమ్మ, ఎంపీడీవో శ్రీధర్‌రావు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. :

నేడు అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

మదనపల్లె టౌన్, జనవరి 4: మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చే ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఖాళీగా వున్న అంగన్వాడీ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీడీపీవో సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. మదనపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం, తంబళ్లపల్లె పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇదివరకే కాల్ లెటర్లు పంపామని వారందరూ శుక్రవారం ఉదయం 9గంటలకు మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సీడీపీవో కోరారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మదనపల్లె టౌన్, జనవరి 4: చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థినులకు ఓ అధ్యాపకురాలు సొంత నిధులతో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలు విష్ణుప్రియ రూ.50 వేలు చెక్కును ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణవేణికి వితరణగా ఇచ్చారు. ఈ సొమ్ము బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఏడాదికి వచ్చే వడ్డీతో యూనిట్ పరీక్షల్లో ప్రతిభ చూపే విద్యార్థినులకు అందజేయాలని కోరారు.

ఇంటింటికీ రామయ్య అక్షింతలు

రామసముద్రం, జనవరి 4: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు మండలంలోని చెంబకూరు గ్రామానికి చెందిన రామభక్తులు ఇంటింటికీ పంచిపెట్టారు. ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో రామభక్తులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

డిమాండ్లు సాధించేదాకా విధుల్లో చేరం

● కలెక్టర్ నోటీసు ప్రతులను దహనం చేసిన అంగన్వాడీలు ● వివిధ రూపాల్లో కొనసాగుతున్న అంగన్వాడీల నిరసనలు



బి.కొత్తకోటలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు



వాల్మీకిపురంలో నోటీసు ప్రతులను తగలబెడుతున్న అంగన్వాడీ కార్యకర్తలు

మదనపల్లె టౌన్, జనవరి 4: తమ న్యాయమైన డిమాండ్లు సాధించుకునేంత వరకు విధుల్లో చేరే ప్రసక్తే లేదని అంగన్వాడీలు స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు 23వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ లోపల విధుల్లో చేరని అంగన్వాడీలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటన ఇవ్వడం శోచనీయమన్నారు. తామేమి అలవికాని డిమాండ్లు కోరడం లేదని, పాదయాత్ర సందర్భంగా సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. నిత్యం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలదించే తమకు గౌరవ వేతనం బదులు కనీస వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ప్రకటనలిస్తే బెదరమని చెబుతూ ప్రకటన ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాళ్లు మధురవాణి, గంగాదేవి, సుజన, గీత, సెక్టార్ లీడర్లు, మూడు మండలాల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో: వేతనాల పెంపు, గ్రాట్యూటి అమలు, యాప్ రద్దు చేసి పనిభారం తగ్గింపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధనకు అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం, కురబలకోట మండలాల అంగన్వాడీలు, హెల్పర్లు తంబళ్లపల్లె మూడు రోడ్ల కూడలిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ యువ నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీలు కోసువారిపల్లె రోడ్డులోని వాటర్ ట్యాంకు పైకి ఎక్కి నిరసన తెలుపుతూ ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు కరుణశ్రీ, సులోచన, స్వరూపారాణి, సరస్వతీ, ఉమాదేవి, గౌరి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో: తమ డిమాండ్ల పరిష్కారం కోసం బి.కొత్తకోట ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమను బందీలుగా మార్చింది..అన్నట్లుగా తమ చేతులు కట్టేసుకుని నిరసన తెలిపారు. విధులకు హాజరు కావాలని జిల్లా అధికారులు పంపిన ఆదేశాల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ లీడర్లు శ్రీవాణి, కుమారి, పీటీయం, బి.కొత్తకోట, ములకలచెరువు మండలాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: వేతనాల సమస్య పరిష్కరించమని సామరస్యంగా విన్నవించుకుంటుంటే అంగన్వాడీ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటామని అధికారులు బెదిరించడం ఏమిటనిఅంగన్వాడీ కార్యకర్తలు ధ్వజమెత్తారు. గురువారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట దీక్షా శిబిరం వద్ద జిల్లా అధికారుల నుంచి వచ్చిన నోటీసుల ప్రతులను దహనం చేస్తూ సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అంగన్వాడీ కార్యకర్తలు విధులలో చేరే ప్రసక్తే లేదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీలకు సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ లీడర్లు చంద్రావతి, భూకైలేశ్వరి, ప్రసన్న, అమ్మాజీ, నజీమున్నీసా, గులాబ్‌జాన్, సంపూర్ణ, లక్ష్మీప్రసన్న, నరసమ్మ, దేవసేన, రెడ్డిరాణి, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ అంగన్వాడీలు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు



సమావేశంలో మాట్లాడుతున్న అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్

మదనపల్లె టౌన్, జనవరి 4: రాష్ట్ర ప్రజలు సీఎం జగన్ మాటలు నమ్మేస్థితిలో లేరని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్ విమర్శించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చెప్పుకుని సీఎం పీఠం కోసం సొంత తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారన్నారు. టికెట్ల కేటాయింపులో సిట్టింగ్ బీసీలు, ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలకు మొండి చెయ్యి చూపిన జగన్ సామాజిక న్యాయం ఎలా చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని అందుకే సీనియర్ వైసీపీ లీడర్లు, ఎమ్మెల్సీలు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నారన్నారు. జనసేత పొత్తుతో చంద్రబాబు రాష్ట్రానికి సుభిక్ష పాలన అందిస్తారన్నారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రాటకొండ మధుబాబు, ప్రతాప్, రాజన్న, రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సర్వీసులు

పీలేరు, జనవరి 4: జిల్లా లో రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికీ ఫిబ్రవరి నెల నుంచి బస్సు సర్వీసు నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు డీపీటీవో రాము తెలిపారు. పీలేరు ఆర్టీసీ బస్టాండులోని దుకాణ సము దాయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నమయ్య జిల్లాకు 60 కొత్త బస్సులు మంజూరు చేసిందన్నారు. ఇందులో పీలేరు డిపోకు 10 బస్సులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్టాండులో రిల యన్స్ స్మార్ట్ సంస్థకు కేటాయించిన స్థలానికి సంబంధించిన ఏర్పడిన స్తబ్దతను పరిష్కరించేందుకు పీలేరుకు వచ్చినట్లు వివరించారు. అనంతరం ఆయన డీఎం కార్యాలయాన్ని తనిఖీ చేశారు. నలుగురు ఉద్యోగులు విధులకు గైర్హాజరు అయినట్లు తెలియడంతో వారికి మెమో జారీ చేయాలని డీఎంను ఆదేశించారు. బస్టాండు ప్రాంగ ణంలో ఖాళీగా ఉన్న స్థలాలకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మ, ఎస్టీఐ బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం ఎస్టీయూ ఎన్నిక ఏకగ్రీవం



అయూబ్‌ఖాన్ అధ్యక్షుడు | రమాదేవి సెక్రటరీ | సురేష్ కోశాధికారి

రామసముద్రం, జనవరి 4: రామసముద్రం మండల ఎస్టీయూ అధ్యక్షునిగా అయూబ్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, ఆర్థిక కార్యదర్శిగా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో జరిగిన ఎస్టీయూ కౌన్సిల్ సమావేశంలో వారిని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్, ఉపాధ్యక్షుడు మధుసూదన్, ఎన్నికల అధికారులు భాస్కరరెడ్డి, బి.మోహన్ ప్రకటించారు. అలాగే గౌరవాధ్యక్షులుగా శివశంకరరెడ్డి, చంగ్రాయాచారి, మండల మహిళా కన్వీనర్‌గా కుసుమ, సీపీఎస్ కన్వీనర్‌గా కృష్ణమూర్తి, అసోసియేట్ మైనార్టీ కన్వీనర్‌గా సయ్యద్‌బాషా, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీరాములురెడ్డి, కేశవకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా సుబ్బారెడ్డి, సుధాకర్, మండల ఉపాధ్యక్షులుగా తిలక్, కృష్ణయ్య, రాధమ్మ, శేషాద్రి, ఆశాజ్యోతి జిల్లా కౌన్సిలర్లుగా కడియాల మురళి, శంకర్, అనిల్‌కుమార్, మహిదర్‌రావు, మనోహర్, ఇ.నరసింహులు, ప్రకాష్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, వై.నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వీరితో పాటు మరో 20మందితో కార్యవర్గం ఏర్పాటు అయినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆరిక కార్యదర్శులు మండల ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు చంగారెడ్డి, సురేంద్రబాబు, రవి, పెంచలయ్య, మునిరత్నం, నారాయణరెడ్డి, రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుడు ఆర్‌కే మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని గురువారం బి.కొత్తకోటలో ఎన్నుకున్నారు. పీటీఎం బి.కొత్తకోట మండలాలకు చెందిన ఉపాధ్యాయులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఎం. వెంకటేశ్వర్లును అధ్యక్షుడిగా, శ్రీనివాసులును ప్రధాన కార్యదర్శిగా, నాగరాజును కార్యదర్శిగా, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా గౌరవాధ్యక్షుడిగా సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రమేష్, అదనపు కార్యదర్శిగా శివ, ఉపాధ్యక్షులుగా రవి, సుధ, నజీర్, మారప రెడ్డి, కార్యదర్శులుగా అశ్విని, శీనప్ప, అరుణ, తేజ, మహిళా కన్వీనర్‌గా మీనా, జిల్లా కౌన్సిలర్‌లుగా అశోక్‌రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కెఆర్ రెడ్డి, కృష్ణప్ప, హైస్కూల్ సెక్రటరీలుగా 9 మందిని కార్యవర్గ సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నారు.

లెప్రసీ సర్వేను తనిఖీ చేసిన జిల్లా అధికారి

పీలేరు, జనవరి 4: రేగళ్ల పీహెచ్‌సీ పరిధిలో జరుగుతున్న లెప్రసీ కేసుల సర్వేను గురువారం జిల్లా లెప్రసీ విభాగం పారామెడికల్ అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు కలిగిన వ్యక్తులను గుర్తించి వారికి ఎండీటీ చికిత్స అందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కార్తీక్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు చిన్నప్ప, కార్యకర్త గంగులమ్మ, ఆశా కార్యకర్తలు మల్లీశ్వరి, అలివేలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మె జనసేన నేతల మద్దతు



కార్మికులకు మద్దతుగా పాల్గొన్న జనసేన నేత రామ్‌దాస్‌చౌదరి, జంగాల శివరాం

మదనపల్లె, జనవరి 4: స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు గురువారం రెండోరోజు సమ్మెలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ, జాయింట్ యాక్షన్‌కమిటీ మద్దతుతో కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా కాంట్రాక్టు, రోజువారి వేతన కార్మికులు 250 మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మున్సి పల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్, ఏఐటీయూసీ నాయకులు ముబారక్, నాగరాజ, తిరుమలప్ప, దేవ, అమర్, పృథ్వీరాజ్, ఇంద్రాణి, పాల్గొన్నారు.

జనసేన మద్దతు: మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మెకు జన సేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామ్‌దాస్‌చౌదరి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జనసైనికులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా రామ్‌దాస్‌చౌదరి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.50వేలు ప్రకటించిన ప్రభుత్వం రెండేళ్లవుతున్నా..ఇప్పటికీ పైసా ఇవ్వలేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జనసైనికులు అడపా సురేంద్ర, నాయని జగదీష్, చంద్రశేఖర్, రాజారెడ్డి, నాగవేణి, ఆదినారాయణ, లవన్న, నవాజ్, జనార్దన్, అర్జున్, చందు, నరేష్, దినకర్, సత్య, తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు మద్దతు ఇవ్వండి

మదనపల్లె, జనవరి 4: వచ్చే సాధారణ ఎన్నికల్లో జనసేనకు మద్దతు తెలపాలని జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామ్‌దాస్ చౌదరి, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్‌ను కోరారు. గురువారం రామ్‌దాస్‌చౌదరి..వీసీకే పార్టీ నాయకులను కలసి మద్దతు విషయంపై చర్చించారు. వీసీకే పార్టీ జాతీయ స్థాయిలో ఇండియా కుటమిలో ఉందని, అధిష్టానంతో చర్చించిన తర్వాతే స్పష్టమైన హామీ ఇస్తానని శివప్రసాద్ పేర్కొన్నారు. పార్టీతో ప్రమేయం లేకున్నా..నియోజకవర్గంలో వ్యక్తిగతంగా మద్దతు ఇవ్వాలని జనసేన-టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టగానే పవన్‌కళ్యాణ్, చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి..మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటన చేయిస్తామని రామ్‌దాస్‌చౌదరి పునరుద్ఘాటించారు.

ఆర్ఐపై చర్యలు తీసుకోవాలి

పీలేరు, జనవరి 4: పీలేరు మండల ఆర్ఐ చాణక్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పీలేరుకు చెందిన పలువురు దళిత సంఘ నేతలు డిమాండ్ చేశారు. మండలంలోని రేగళ్ల పంచాయతీ శెట్టిపల్లి పరిధిలోని సర్వే నెం.284/1లో గ్రామకంఠం భూమిని సాగు చేసుకుంటున్న దళితులపై ఆర్ఐ నేతృత్వంలో వీఆర్వో మునీశ్వర, సర్వేయర్ వినోద్‌లు దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. అయితే ఈ విషయమై ఆర్ఐ చాణక్య మాట్లాడుతూ తాము ఎవరిపై దౌర్జన్యం చేయలేదన్నారు. సర్వే నెం.284పై చంద్రారెడ్డి అనే వ్యక్తి చాలా కాలం క్రితం పీలేరు కోర్టులో పర్మినెంట్ ఇంజెక్షన్ ఆర్డరు తెచ్చుకున్నారన్నారు. ఆ విషయాన్ని తాము పీలేరు సీఐకి తెలియజేసి పోలీసు బందోబస్తుతో ఆ భూమిని సర్వే చేశామన్నారు. ఆ సమయంలో తాము ఎవరిపై దౌర్జన్యం చేయలేదని, కోర్టు ఉత్తర్వుల మేరకు నడుచుకున్నామన్నారు.

జీతాల కోసం స్వీపర్ల ధర్నా

పీలేరు, జనవరి 4: నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ జీతాలు వెంటనే చెల్లించాలని పీలేరు మం డలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీప ర్లు గురువారం ధర్నా చేప ట్టారు. స్థానిక ఎంఆర్సీ కార్యాలయం ఎదుట ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను శుభ్రంగా పెట్టేందుకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గొడ్డు చాకిరీ చేస్తున్న తమకు ప్రభుత్వం కేవలం రూ.6 వేల వేతనం నెలా నెలా సక్రమంగా చెల్లించకుండా గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందన్నారు. తమకు జీవో నెం.108 ప్రకారం నెలకు రూ.11,500లు వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని ఎంఈవో లోకేశ్వర్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ప్రభుత్వ స్కూల్స్ స్కావెంజర్స్ అండ్ స్వీపర్స్ యూనియన్ నాయకురాళ్లు నీరజమ్మ, వెంకటరత్నమ్మ, యశోదా, వెంకటరత్నమ్మ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ

మదనపల్లె అర్బన్, జనవరి 4: అనంతరపుంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఈ నెల 7న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహాఆవిష్కరణకు రెడ్డిసంఘం నాయకులు, ప్రజలు తరలిరావాలని ఏపీ రెడ్డిసంఘం గౌరవాధ్యక్షుడు వరదారెడ్డినారదరెడ్డి పిలుపుని చ్చారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఏపీ రెడ్డిసంఘం నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాఘవ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీరెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



చంద్రబాబుతో కలసి పాల్గొన్న శ్రీరామ్‌చినబాబు



జయహో బీసీ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్



'జయహో బీసీ' సదస్సులో రామ్మూర్తి, విజయ్ కుమార్



బీసీ సదస్సులో టీడీపీ నేతలు

మదనపల్లె టౌన్/ములకలచెరువు, జనవరి 4: బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలో టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బీసీ విభాగం అధ్యక్షుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జి.శంకర్‌యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు పేర్కొన్నారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ నేతలు గుత్తికొండ త్యాగరాజు, సురేంద్రయాదవ్, మోడెం సిద్దప్ప, నారాయణ, ముత్తకూరు మౌళా, చెన్నకిష్టా, కేశవులు, నాగమల్లప్ప, శ్రీనివాసులు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పీలేరులో: విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన 'జయహో బీసీ' సదస్సులో పీలేరుకు చెందిన బీసీ నాయకులు పురం రామ్మూర్తి, విజయ్ కుమార్ గౌడ్, జనార్దన్ గౌడ్, ఖాదర్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విజయవాడ నుంచి మాట్లాడుతూ తమ నాయకుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గం నుంచి తాము బీసీ సదస్సులో పాల్గొన్నట్లు తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీల సంక్షేమం, అభివృద్ధితోపాటు చట్టసభల్లో కూడా ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి బీసీలను సంఘటితం చేసి టీడీపీని గెలిపించుకుంటామన్నా రు.

నిమ్మనపల్లిలో: విజయవాడ మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి మండల నాయకులు రాజంపేట బీసీ సాధికారత సమితి జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై వారి గ్రామాల్లో జయహో బీసీ మహాసభలు ర్యాలీలు చేపట్టాలని తెలిపారన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, దొరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని చండీ హోమం

● కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ టీడీపీ నేతల వినతి



మాట్లాడుతున్న దొరస్వామి పాలగిరి సిద్ధా

ములకలచెరువు, జనవరి 4: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మళ్లీ సీఎం కావాలంటూ దశమహావిద్య సమేత మహారాజ శ్యామల, చండీ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు టీడీపీ నేత మండల అధ్యక్షుడు పాలగి రి సిద్ధా పేర్కొన్నారు. ములకలచెరువులో గురువారం టీఎస్ఎన్వీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీడీపీ నేత కట్టా దొరస్వామినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ హోమాన్ని విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వతేదీ నుంచి 8వతేదీ వరకు మదనపల్లెలోని చెంబకూరు రోడ్డులో ఉన్న ఎన్‌వీఆర్ కళ్యాణమండపంలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.

షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంబరాలు




కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నియోజకవర్గనాయకులు

మదనపల్లె అర్బన్, జనవరి 4: షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు మదనపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ నాయకులు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంపిచపెట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తై షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామని తెలిపారు. ఏపీలో కాంగ్రెస్‌పార్టీ బలపడడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మదనపల్లె మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, నాయకులు మహమమద్‌పీర్, షేక్ అన్వర్, సమీర్, రవి, పాలేటి, రమణ, సయ్యద్, బయ్యారెడ్డి, ఈశ్వరమ్మ, అమీర్‌జాన్, అర్మాజ్, వెంకటరమణ, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో: వైఎస్ షర్మిల చేరికతో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృతతేజ తెలిపారు. పీలేరులో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి మీద ఉన్న అభిమానంతో పార్టీకి దూరమైన వైఎస్ అభిమానులు తిరిగి వస్తారన్నారు.

అయ్యప్పస్వామి ఆలయకమిటీ చైర్మన్‌పై విచారణ



చైర్మన్‌ను విచారిస్తున్న దేవదాయశాఖాధికారి విశ్వనాథ్

మదనపల్లె అర్బన్, జనవరి 4: అయ్యప్పస్వామి ఆలయకమిటీ చైర్మన్ రెడ్డెప్పరెడ్డిపై గురువారం అన్నమయ్యజిల్లా దేవదాయశాఖాధికారి విశ్వనాథ్ విచారణ చేపట్టారు. ఆలయం చేరుకున్న ఆయన అయ్యప్పస్వాముల సమక్షంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేశారు. ఇందులో హిందూ ఐక్యవేదిక, బహుజన యువసేన నాయకులుతో కలిసి అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న సంఘటనలు, ఆర్థిక లావాదేవాలు, పూజారుల నియామకం, బిల్లుబుక్కులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక్కడి సమస్యలపై అయ్యప్పస్వాముల వద్ద, ఇతరులు వద్ద లిఖితపూర్వకంగా వాస్తవాలను క్రోడీకరించి దేవదాయశాఖ కమిష నర్‌కు నివేధించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రవికుమా ర్‌రెడ్డి, గ్రూప్‌టెంపుల్ ఈవో రమణ, సిబ్బంది అంకన్న, రాజశేఖర్, పురుషోత్తం, ఎస్ఐ రవికుమార్, పోలీసులు, అయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు.

రెడ్డెమ్మ హుండీ ఆదాయం రూ.7 లక్షలు

గుర్రంకొండ, జనవరి 4:గుర్రంకొండ మండ లం చెర్లోపల్లెలో కొలువైన రెడ్డెమ్మకొండ ఆలయంలో గురువారం అమ్మవారి హుండీని దేవాదాయశాఖ అధికారులు లెక్కించగా రూ. .7,07,545 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖాధికారి రవికుమార్ తెలిపారు. ఈ క్రమంలో అమ్మవారికి హుం డీ ద్వారా నగదుతో పాటు 56 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తా న్ని ఆలయాభివృద్ధికి వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో మంజుల, చైర్మన్ నరసింహారెడ్డి, పాలకమండలి సభ్యులు మధు, వెంకటేష్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె, జనవరి 4: కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. గురువారం మండలంలోని ఎగువసుగాలితాండా, కోటకొండ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సందేశంతో పాటు, కేంద్ర ప్రభుత సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పలువురికి అయుష్మాన్ భవ హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజినప్ప, మండల అధికారులు, బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సమష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలి



టీడీపీ సీనియర్ నాయకుడిని సన్మానిస్తున్న యువనేత జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 4: ఐకమత్యంతో కలసి పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరిగి అధికారంలోకి తీసుకువద్దామని ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నియోజకవర్గ యువ నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన తంబళ్లపల్లె మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలను వారి స్వగృహాలకు వెళ్లి కలుసుకున్నారు. మండల పర్యటనకు విచ్చేసిన జయచంద్రారెడ్డికి స్థానిక నాయకులు స్థానిక రాజకీయ పరిస్థితులు, సమస్యలను వివరించారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ...కార్యకర్తలు ఎవరూ అధైర్యపడోద్దని.. ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉత్తమ్‌రెడ్డి, తాతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, శంకర్ రెడ్డి, బోయపల్లె శివ, పీర్లమాబు, మాజీ ఉపసర్పంచ్ సుబ్రమణ్యం, టైలేశిన, మ్యూజికల్ శివ, జనసేన నాయకుడు నరేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.